# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

బుధవారం 8 ఏప్రిల్ 2026


## మీడియా సంస్థలపై దాడి చేసే రౌడీ లను శిక్షించాలి..!!

**ఆంధ్రజ్యోతి పై వైసిపి వర్గీయులు దాడికి పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ :**

గోరంట్ల ఏప్రిల్ 7 సీమ వార్త.



ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా అక్షరమే ఆయుధంగా ప్రజా గళంగా నిలిచే ఆంధ్రజ్యోతి పత్రికను, చానల్ ను ముందుకు తీసుకపోతూ జర్నలిజంలో తమకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకున్న ఒక సంస్థ పై వైసీపీ నేతలు ఇలా ఇలాంటి దాడులకు దిగటం సిగ్గు చేటు అని బీజేపీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ పేర్కొన్నారు.రాజధాని అమరావతి పై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేకనే వైసిపి దాడులకు పాల్పడి తిరిగి మీడియా కార్యాలయాల వద్ద నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు అదేవిధంగా ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ నేతలు చేసిన దాడిని అన్ని వర్గాలు ముక్త కంఠంతో ఖండించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్ కోరారు.



## 100 రోజుల్లోనే జనానికి జలదార!

....నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యాచరణ.

కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు.....ప్రతి ఎకరాకూ నీరందిస్తాం.

నీటి బొట్టుతో సంపద సృష్టి.. ఇదే చంద్రబాబు లక్ష్యం...అమరావతిపై విషం కక్కుతున్న జగన్.

.....ఇది తప్పు అన్నందుకు పెట్రేగిపోతున్న జగన్ బ్యాచ్.

.....మీడియా సంస్థలు, ప్రజలపై వైసీపీ దాడులు గర్హనీయం.

.....చూస్తూ ఊరుకునేది లేదు : మంత్రి సవిత హెచ్చరిక











## 25 కి మీ, 1500 బైక్‌లతో... జయహో అమరావతి.

మడకశిరలో దుమ్ము రేపిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.

జయహో అమరావతి నినాదాలతో మార్మోగిన మడకశిర

1500 బైకులతో భారీ బైకు ర్యాలీతో మోతమోగిన మడకశిర నియోజకవర్గం

సుమారు 25 కిలోమీటర్ల మేర కొనసాగిన ర్యాలీ



## భూ భద్రత కే రీ సర్వే..!!

....భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్న ప్రభుత్వం ఇది.. ....పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

....రామగిరి మండలంలో 560మందికి పాసుపుస్తకాలు పంపిణీ

....జగన్ పిచ్చి నిర్ణయాలను ఎవరూ మర్చిపోలేదన్న సునీత

....ఎగువపల్లి మారెమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్



## ఏ "పల్లె" లోను తాగునీరు తక్కువ కాకూడదు... "పల్లె" వార్నింగ్

....ఏ గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య రానివ్వొద్దు

.....రెడ్డిపల్లి ప్రభుత్వ హై స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.

......నల్లమాడ మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి

......వెళ్ళమద్దిలో టిడిపి సీనియర్ కార్యకర్త రమణ ను పరామర్శించిన ఫ్యామిలీ.

నల్లమాడ ఏప్రిల్ 7 సీమ వార్త.





గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. నల్లమాడ మండలం వేళ్ల మద్ది గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించారు. గ్రామంలో టిడిపి సీనియర్ కార్యకర్త రమణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబాన్ని వారు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వైద్యుల సలహా మేరకు మందులు వాడి ఆరోగ్య జీవితాన్ని పొందాలని సూచించారు. అదేవిధంగా వెళ్ళ మద్ది, కొండకింద తండా ,ఎర్రంకపల్లి గ్రామాల్లో సమస్య అధికంగా ఉందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. ఈ గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు నీటిని అందించాలని ఆర్ డబ్లూ ఎస్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. రెండు రోజుల్లో మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా గ్రామాలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా కొండకింద తాండకు చెందిన హీరే నాయక్ క్యాన్సర్ వ్యాధితో వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు వెంటనే స్పందించి హైదరాబాదులోని బసవతారక క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్య చికిత్సలు పొందాలని ఎమ్మెల్యే స్వయంగా తన లెటర్ ద్వారా వైద్యులకు అందించారు. మెరుగైన వైద్యం పొంది ఆరోగ్య జీవితం తో త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రెడ్డిపల్లి ప్రభుత్వ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యతను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వండిన పొంగల్ కోడిగుడ్డు , శనక్కాయ చట్నీ ఆహారాన్ని స్వయంగా ఎమ్మెల్యే తిని రుచి చూశారు. వంట స్టోర్ రూమ్ లో విద్యార్థులకు అందించే ఆహార వస్తువులను ఎమ్మెల్యే నాణ్యతను పరిశీలించారు. ఆహారాన్ని మరింత రుచిగా విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని అక్కడున్న ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టిడిపి మండల నాయకులు హాస్పిటల్ డైరెక్ట్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మత్ర రాజశేఖర్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, మణి కుమారి, అరవింద్ బాబు, గంగప్ప, రహిమాన్, జి గంగన్న, భాస్కర్, నాయక్ , ఎం నరసింహులు,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## గోరంట్ల మండల.. బూత్ కన్వీనర్‌గా సుబ్బు కు ఛాన్స్.

సుబ్రహ్మణ్యం సన్మానించిన వైసీపీ శ్రేణులు.



గోరంట్ల ఏప్రిల్ 7 సీమ వార్త.

గోరంట్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ గా సుబ్రహ్మణ్యం ఎంపిక చేసినట్లు పట్టణ కన్వీనర్ మేదర శంకర తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పార్టీ పదవుల కేటాయింపుల భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి ఉషశ్రీ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన గోరంట మండల కన్వీనర్ పట్టణ కన్వీనర్, వైయస్సార్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఈనెల 10న జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి :- సిపిఐ

**పుట్టపర్తి ఏప్రిల్07 (సీమవార్త బ్యూరో) :-**

ఈనెల 10 నుంచి 12 వరకు బత్తలపల్లి నుంచి బండ్లపల్లి వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని జిరాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పుట్టపర్తి ఆర్డిఓ ఆఫీస్ సర్కిల్ నందు ఉన్న సిపిఐ కార్యాలయంలో సిపిఐ పాదయాత్రల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, వినోద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేదల నుంచి దూరం చేయడానికి కంకణం కట్టుకుని అబద్ధం కొత్తగా జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా పేదల పట్టబడుతుందని ఆనాడు కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రధాని మన్మోహన్ సింగ్,ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అనంతపురం జిల్లా బండ్లపల్లి లో దేశవ్యాప్తంగా పేదలకు ఉపాధి చట్టాన్ని తీసుకువచ్చి అప్పటినుంచి ఇప్పటివరకు వలసలు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.




కానీ బిజెపి ప్రభుత్వం మోడీ పేదలకు చట్టాన్ని దూరం చేసే పద్ధతుల్లో కొత్త చట్టం తీసుకొచ్చిందని దీనివల్ల చట్టం నిర్వీర్యం అయిపోయిందన్నారు. గ్రామీణ ప్రజలు ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితి వస్తుందని దానికోసం అనే పది నుంచి 12 వరకు సిపిఐ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున సిపిఐ కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షెక్షావలి, సిపిఐ నాయకులు రత్నమ్మ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు

**అమరాపురం ఏప్రిల్ 7 సీమవార్త:** మండల కేంద్రమైన అమరాపురంలో మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం వైభవంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరాపురం టిడిపి కార్యాలయం నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కటౌటర్ వద్ద బారి కేక్ కటింగ్ చేసి స్వీట్లు,పండ్లు పంపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండలసింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,మాజీ మండలకన్వీనర్ శివరుద్రప్ప, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు ప్రసాద్, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్,నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యువ నాయకుడు సురేష్ కుమార్ ,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, నియోజకవర్గ. ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చన్నప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లు విరూపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, యువనాయకులు తమ్మరాయప్ప, ఫుల్లికుంట రాజు ,పంచాయితి కన్వీనర్ ఆనంద్,వివేక్, మండల తెలుగు యువత అధ్యక్షుడు హాలుకూరు నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, లింగరాజు, సుబ్బారావు, స్టూడియో హనుమంతు, డీలర్ జయన్న తదితరులు పాల్గొన్నారు



# 25 కి మీ, 1500 బైక్ లతో... జయహో అమరావతి.



**మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త**

నియోజకవర్గంలో జయహో అమరావతి నినాదాలు మార్మోగాయి. భారీ బైకు ర్యాలీతో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు దుమ్ము రేపారు. మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి రోళ్ల మండల కేంద్రం వరకు సుమారు 25కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. రాజధాని అమరావతికి రాష్ట్రపతి ఆమోదముద్ర లభించి, చట్టబద్ధంగా రాష్ట్ర రాజధానిగా ఏర్పడడంతో జయహో అమరావతి జయజయహో అమరావతి అంటూ నినాదాలు చేశారు. 1,500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించిన ఎం.ఎస్.రాజు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ

జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లపాలనలో రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రజలు అవమానకరంగా బ్రతికితే నేడు మా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు గర్వంగా మా రాజధాని అమరావతి అనే విధంగా చేసింది. రాష్ట్ర ద్రోహిగా జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా మిగిలిపోతాడు. ఈ విషయాన్ని డైవర్షన్ చేసేందుకు జగన్మోహన్ రెడ్డి 'మావిగన్' పేరుతో డ్రామాలు ఆడుతున్నాడు. జగన్ తెచ్చిన మావిగన్ పై వాస్తవాలు చెప్పి, దాని వెనుక ఉన్న కుట్ర కోణాలను బయటపెట్టినందుకు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ సైకో మూతా దాడులకు పాల్పడడం దుర్మార్గం. జగన్మోహన్ రెడ్డి తలక్రిందులుగా తపస్సు చేసినా రాష్ట్ర చరిత్రలో మంచివాడు కాలేడు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో చేసిన ద్రోహం క్షమించరానిది. రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసేవిధంగా కుట్రలు, కుతంత్రాలు చేశాడు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తుంటే జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేకపోతున్నాడు. అందుకే తన వైసీపీ గ్యాంగ్ తో అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. రాష్ట్రప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మే ప్రసక్తే లేదు. అమరావతి ఇకపై అన్ స్టాపబుల్ గా దూసుకుపోతుంది. రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మిస్తుంది అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచిటి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కన్వీనర్ లో నాగరాజు, లక్ష్మీనరసప్ప, కృష్ణమూర్తి, తిప్పే స్వామి, ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, మర్దన గుండప్ప, గణేష్, కుమారస్వామి, దాసిరెడ్డి, మారుతి రెడ్డి, క్లస్టర్ కన్వీనర్లు రోల్ల మంజునాథ్, ఆగలే శివకుమార్, గుడిబండ బాలేపల్లి రాజు, చంద్రశేఖర్ యాదవ్, నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 100 రోజుల్లోనే జనానికి జలదార..!!

**సోమందేపల్లి ఏప్రిల్ 7 సీమ వార్త.**




నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో కలిసి వంద రోజుల ప్రణాళికలను రూపొందించారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామం సమీపంలోని చెరువులో సోమవారం ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణకు 100 రోజుల పాటు జలధార ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలతో ప్రతి ఎకరాకూ సాగునీరందించాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. వంద రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీతలతో పాటు మరమ్మతులు, ఇంకుడు గుంతలు తవ్వుతామన్నారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడం, తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే విధానాన్ని (డ్రిప్ ఇరిగేషన్) ప్రోత్సహించడం, చెరువుల్లోని మట్టిని పొలాలకు తరలించడం, పంట కుంటల నిర్మించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నీటి సంరక్షణను ఉద్యమం చేపట్టామని, రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ ఉద్యమం చేపట్టామన్నారు. రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు.

**పెట్రేగిపోతున్న వైసీపీ బ్యాచ్**

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించడం, ఆ వెంటనే రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జగన్, ఆయన పార్టీ నేతలు సహించలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. మావిగన్ అంటూ అమరావతిపై జగన్ మరోసారి విషం కక్కారన్నారు. రాజధానిపై పూటకో మాట, గంటకో మాట ఆడుతుండడంతో ప్రజలు జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారన్నారు. అమరావతిపై కుట్రలు పన్నడం తప్పు అని చెప్పడంతో, వైసీపీ బ్యాచ్ సహించలేకపోతోందన్నారు. మీడియా సంస్థలపైనా, ప్రజలపైనా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందేపోయి, జగన్, ఆయన అనుచరులు చేస్తున్న దౌర్జన్యాలను, దాడులను చూస్తూ ఊరుకునేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు.

**వేరుశెనగ రైతులతో ముచ్చట**

జలధార కార్యక్రమం అనంతరం చెరువు పక్కనే ఉన్న వేరు శనగ పంట భూములను మంత్రి సవిత పరిశీలించారు. ఎంతమేర సాగు చేశారు... పంట దిగుబడి గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. అన్నదాత సుఖీభవ నిధులతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందజేస్తున్నారన్నారు. రూ.30 వేల కోట్లతో రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని, రాయసీమలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు వెచ్చిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలనపై రైతులు సంతృప్తి వక్తంచేయడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు



**మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త:** మండల పరిధిలోని ఆముదాలగొంది గ్రామంలో వుండు శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నందు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పుట్టిన రోజు సందర్భంగా గుండమల గ్రామ పంచాయతీ అభిమానులు ఆశ్రమం లోని వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి గుండుమల పంచాయతీ అభిమానులు బి.రంగనాథ్, ప్రకాశ్, చితనగిరియప్ప, నాగరాజు రంగనాథ్, లోకేష్,తిమ్మెగౌడ,రామెగౌడ తదితరులు పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## శరీరం అనేది ఒక దేవాలయం లాంటిది.. వైద్యాధికారులు దిలీప్ కుమార్, పుష్పలత



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 07 సీమవార్త :** మానవ శరీరం అనేది ఒక దేవాలయం లాంటిది అని, దానిని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచుకోవడం అందరి కనీస బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ దిలీప్, డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవము సందర్భంగా గ్రామంలో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కావున ప్రతిరోజు ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, పరిశుభ్రమైన ఆహారం తీసుకుంటూ, పరిశుభ్రమైన నీరును తీసుకొని, తగిన పోషక ఆహారం తీసుకొని,రోజుకు కనీసం 30 నిమిషాలు చొప్పున వ్యాయామం, యోగా కార్యక్రమాలలో పాల్గొనవలెనని తెలిపారు. అలాగే ఏప్రిల్ మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున గర్భిణీ స్త్రీలు, వృద్ధులు బయటకు ఉదయం గాని సాయంత్రం గాని మాత్రమే రావాలని మిగిలిన సమయాన్ని పనులను చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి , హెల్త్ అసిస్టెంట్ లు ఆంజనేయులు ,రాజశేఖర్ , ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి'కి రాష్ట్రపతి ఆమోదముద్ర





. **మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త** : రాష్ట్ర ప్రజల కలల రాజధానికి రాష్ట్ర పతి ఆమోదముద్ర హెచ్ లభించి, చట్టబద్ధమైన ఏకైక రాజధానిగా అవతరించిన చారిత్రక సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి రోళ్ల మండల కేంద్రం వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర 1500 బైకులతో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని చూసిన పాలకుల కుతంత్రాలను తిప్పికొట్టి, నేడు మన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరూ సగర్వంగా "మా రాజధాని అమరావతి అని చెప్పుకునేలా వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. రాజధాని ఏదో చెప్పుకోలేని నిస్సహాయ స్థితికి రాష్ట్రాన్ని నెట్టివేసిన గత ప్రభుత్వ డైవర్షన్ రాజకీయాలను, విధ్వంసక విధానాలను ప్రజలు ఇక నమ్మే ప్రసక్తే లేదు. నవ్యాంధ్ర భవిష్యత్తుకు ముఖద్వారమైన అమరావతి ప్రస్థానం ఇక అప్రతిహతం.. జయహో అమరావతి అనే నినాదాలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జోరుగా హోరు ఎక్కించారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి.




పెనుకొండ ఏప్రిల్ **7 సీమ వార్త:** మండల పరిధిలోని హరిపురం సమీపంలో వై జంక్షన్ వద్ద కియా ఎస్సై రాజేష్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సక్రమంగా లేని ద్విచక్ర వాహన దారులకు అపరాద రుసుం విధించారు. హరిపురం సమీపంలోని వైజంక్షన్ వద్ద యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా బోర్డును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ జన్మదిన సందర్భంగా శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి నీ దర్శించుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు



మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదినం సందర్భంగా మంగళవారం కర్ణాటక రాష్ట్రం ధర్మస్థలం మంజునాథ స్వామిని దర్శించుకున్నారు. కైలాస వాసుడు శివ క్షేత్రమైనటువంటి ధర్మస్థల శ్రీ మంజునాథ స్వామి వార్లను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లుడు కూతురు తోపాటు, కుమారుడు బాలాజీ, సహాయకుడు బాలు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## రోడ్ కు అడ్డంగా ఉన్న గోడను తొలగించండి మహా ప్రభు...





**తనకల్లు, ఏప్రిల్ 7 సీమ వార్త న్యూస్..:** తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లోకిష్టప్ప అనే వ్యక్తి మనదపల్లి టూ కదిరి మెయిన్ జాతీయ రహదారి లో సిరండి కాలువ దాటి గోడను కట్టడం వల్ల దిచక్ర దార్లు, బాటసారులు, వాహన దారులు చాలా ఇబ్బంది పడుతున్నాము అని వారు ఆవేదన చెందు తున్నారు. ఎప్పుడు ప్రమాధాలు జరుగోతాయో అని అక్కడ చుట్టుపక్కల వారు ఆందోళన చేశీదున్నారని ప్రజలు అంటున్నారు. ఈ రోడ్ చాలా రద్దీ గా ఉంటుందని ఈ గోడను తొలగించాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహారిస్తున్నారు నరేష్ తెలియ జేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించకపోతే గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి తీసుకెతామని గ్రామస్తులు అంటున్నారు వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరీక్షరించ వలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## ఏప్రిల్ 12న ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు.. చిగీచెర్ల రవీంద్రారెడ్డి



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 07 సీమవార్త** :మండల పరిధిలోని సుబ్బారావు పేట గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జానపద యువ కళాకారుల సంఘం కార్యదర్శి చిగిచెర్ల రవీంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి దాతలుగా ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి, చిగిచెర్ల లక్ష్మీకాంత, డాక్టర్ లోకేష్ రెడ్డి, డాక్టర్ చికిచెర్ల తేజశ్రీ, ప్రసూతి శ్రీ రోగ నిపుణులు బేబీ చిగుచెర్ల మహా రాగ్ని వ్యవహారిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకలు జానపద యువ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, శ్రీకృష్ణదేవరాయ అవార్డు గ్రహీత అహ్మద్ భాషా బృందం బత్తలపల్లి, మదనపల్లి కళాకారులచే మహబూబ్లాల్ రచించిన శ్రీమద్విరాట పోతులూరి వీర బ్రహ్మంగారి చరిత్ర నాటక ప్రదర్శన ఇదే రోజు రాత్రి 9 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. కావున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు. యుటిఎఫ్ :



**మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త** :పట్టణం నందు గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం సన్నిధిలో మడకశిర తాలూకా ముద్దుబిడ్డ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా మడకశిర తాలూకా సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ మడకశిర తాలూకా ప్రజల హృదయాలలో నిత్యం నెలవై కొలవై ఒక అన్నగా, తమ్ముడిగా ఆరాధించబడుతున్న ఆరాధ్య దైవం మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు యుటిఎఫ్ ఆధ్వర్యంలో గుండుమల తిప్పేస్వామి ప్రియ సోదరులు గుండుమల చంద్రప్ప , వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మడకశిర మండల టిడిపి కన్వీనర్ నాగరాజ్ అతిథులుగా హాజరై కేక్ కోసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన శ్రీ సత్య సాయి జిల్లా గౌరవ అధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై.జోగప్ప, తాలూకా సమన్వయకర్త టీ మూడ్లగిరియప్ప, హనుమంతరాయ్, నవీన్, నంజప్ప, అశోక్, ఈశ్వర్, వెంకటరమణ, వెంకటరాముడు, రంగనాథ్, నారా నాయక్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణమునకు దాతలు సహకరించండి - ఆలయ కమిటీ



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 07 సీమవార్త :** పట్టణంలోని సిద్దయ్యగుట్టలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయమును గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ కమిటీ సభ్యులు వారు దాతల సహకారంతో, కమిటీ సభ్యుల దాతృత్వంతో దినదినాభివృద్ధి చెందుతూ నిర్మాణం వేగవంతం అవుతుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ఈ లక్ష్మీనరసింహస్వామి 300 సంవత్సరాల కిందట వెలసి ఉన్నదని, అత్యంత మహిమగల దేవాలయం అని వారు తెలిపారు. భక్తాదుల యొక్క పూరి విరాళముతో కనులవిందుగా ప్రస్తుతం ఆలయ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల వరకు ఆలయ నిర్మాణమునకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. కానీ ఇంకను ఆలయ నిర్మాణంనకు నగదు చాలా అవసరం ఉన్నందున, దాతలు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణ భాగములో సలహారము, ఫలహారం యందు భగవత్ విగ్రహములు నిర్మించబడుతుందని తెలిపారు. కావున భక్తాదులు గాని, దాతలు గాని ముందుకు వచ్చి ఆలయ నిర్మాణములో భాగస్వాములు కావాలని వారు తెలిపారు.

## భూగర్భ జలాల సంరక్షణ కోసం గ్రామసభలు..

**గాండ్లపెంట, ఏప్రిల్ 7 సీమవార్త....**



గ్రామ సభలో పాల్గొన్న అధికారులు.

భూగర్భ జలాలు పెంపొందించే దిశగా నీటిని సంరక్షించేందుకు చేపట్టాల్సిన పనులపై మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి భద్రత... సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై స్థానిక గ్రామ సచివాలయం నందు అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో భూగర్భ జలాలు పెంపొందించడానికి అవసరమైన పనులను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా నీటి కుంటలు, చెక్ డ్యాములు, ఫారం ఫండ్స్ తదితర పనులను ఉపాధి హామీ కింద చేపట్టేందుకు అధికారులు అవసరమైన పనులను ఎంపిక చేశారు. అనంతరం తూపల్లి గ్రామంలో అధికారులు గ్రామ సభ నిర్వహించి వేసవిలో నీటిని సంరక్షించే పనులను ఎంపిక చేశారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈ అరుణ కుమారి, ఏపీఓ చంద్రశేఖర్, మండల పశు వైద్యాధికారి చెన్నకేశవులు, ఈసీ ఆనంద్, గ్రామ కార్యదర్శి శివమూర్తి, సాంకేతిక సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేద్దాం

**-ఎంపీడీవో రామారావు, ఇరిగేషన్ ఏఈ భార్గవ్**



**అమరాపురం ఏప్రిల్ 7 సీమ వార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు మరియు ఉపాధి హామీఏపీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పి ఆర్ ఏ ఈ, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో రామారావు, ఇరిగేషన్ ఈ భార్గవులు జలధార ప్రాజెక్టుపై కార్యక్రమాలు ఈ సందర్భంగా ఎంపీడీవో మరియు ఇరిగేషన్ ఏమీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలధార ప్రాజెక్టును నీటి భద్రత మరియు సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు దీన్ని అమరాపురం మండలంలోలు కార్యాచరణ చేపట్టడానికి కృషి చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడానికి దాదాపు 100 రోజులు కావలసి ఉన్నందున ప్రతి గ్రామపంచాయతీలో భూగర్భ జలాల పెంపకం కోసం గ్రామస్థాయిలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించి భూగర్భ జలాలను పెంచడానికి గ్రామస్థాయిలో కమిటీ ద్వారా పనులను గుర్తించి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి కృషి చేస్తామని వారి పేర్కొన్నారు. పది రోజుల్లోపు గ్రామ సభలను నిర్వహించి పనుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్కు పంపడం ద్వారా పనులు మంజూరై దాదాపు 80 రోజుల్లో ఆ పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహమూర్తి, గురు సిద్దప్ప, శివరామప్ప, తిప్పే స్వామి తదితరులతోపాటు గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హాలుకూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



**అమరాపురం ఏప్రిల్ 7 సీమవార్త**

మండల పరిధిలో హాలుకూరు గ్రామం నందు మంగళవారం రాత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు నాగరాజ్, మహేంద్ర గ్రానైట్ యజమాని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, డైరెక్టర్ దాదా పీర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మాజీ డీలర్ శ్రీనివాస్, డీలర్ హిమంత రాజు, మాజీ పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, పంచాయతీ టిడిపి కో కన్వీనర్ జయరామప్ప, ఆనిమేటర్ సురేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, యువ నాయకుడు బూత్ ఇంచార్జ్ రఘు, మంజు, మహేష్, మంజుతదితరుల సమక్షంలో ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లను పంచిపెట్టారు.

## కుంపటి అమ్మనెమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన రామ శ్రీనివాస్

**టి.సుండుపల్లి, ఏప్రిల్ 7 సీమ వార్త**



మండల పరిధిలోని కటవకిందపల్లె చెందిన కుంపటి పెద్దరెడ్డయ్య చిన్నరెడ్డయ్యల తల్ల అమ్మనెమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ సీనియర్ నేత రామ శ్రీనివాస్ ఆమె పార్థివదేహాన్ని సందర్శించారు. సందర్భంగా పూలమాల సమర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన బంధుమిత్రులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## కరీకేర గ్రామంలో జిల్లా కలెక్టర్ కి మహిళా హెచ్ వి సంఘాల ద్వారా ఆత్మీయ స్వాగతం





**మడకశిర ఏప్రిల్ 7 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కరికెర .గ్రామంలో ప్లాస్టిక్ . నిషేధం. అనే నినాదంతో మహిళ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామసుందర్. ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య అధ్యక్షత వహించి. గ్రామంలో జరిగినటువంటి బృహత్తర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యాంసుందర్ గ్రామంలో కావాల్సిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇరిగేషన్. మండల అభివృద్ధి అధికారులు. తెలుగుదేశం నాయకులు రవిశంకర్ నాగభూషణం నాగరాజు చంద్రప్ప శివన్న . మంజునాథ .. శ్రీరామప్ప దాసన్న పాండురంగప్ప జి నారాయణప్ప . తదితరులు హాజరు కావడం జరిగినది.

## హాలుకూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

**అమరాపురం ఏప్రిల్ 7 సీమవార్త :** మండల పరిధిలో హాలుకూరు గ్రామం నందు మంగళవారం రాత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు నాగరాజ్, మహేంద్ర గ్రానైట్ యజమాని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, డైరెక్టర్ దాదా పీర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మాజీ డీలర్ శ్రీనివాస్, డీలర్ హిమంత రాజు, మాజీ పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, పంచాయతీ టిడిపి కో కన్వీనర్ జయరామప్ప, ఆనిమేటర్ సురేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, యువ నాయకుడు బూత్ ఇంచార్జ్ రఘు, మంజు, మహేష్, మంజుతదితరుల సమక్షంలో ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లను పంచిపెట్టారు.

## హాలుకూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

**అమరాపురం ఏప్రిల్ 7 సీమవార్త :** మండల పరిధిలో హాలుకూరు గ్రామం నందు మంగళవారం రాత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి తెలుగు యువత మండల అధ్యక్షుడు నాగరాజ్, మహేంద్ర గ్రానైట్ యజమాని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, డైరెక్టర్ దాదా పీర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు మాజీ డీలర్ శ్రీనివాస్, డీలర్ హిమంత రాజు, మాజీ పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, పంచాయతీ టిడిపి కో కన్వీనర్ జయరామప్ప, ఆనిమేటర్ సురేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, యువ నాయకుడు బూత్ ఇంచార్జ్ రఘు, మంజు, మహేష్, మంజుతదితరుల సమక్షంలో ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లను పంచిపెట్టారు.

## వాహన తనిఖీ చేపట్టిన ఎస్సై హుస్సేన్



**టి.సుండుపల్లె ఏప్రిల్ 7 సీమ వార్త** :మండల కేంద్రంలోని కూడలిలో ఎస్సై హుస్సేన్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల పత్రాలను పరిశీలించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.అలాగే హెల్మెట్ ధరించడం, అవసరమైన పత్రాలు వెంట తీసుకెళ్లడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూరి ఇల్లు, వేరుశెనగ గడ్డివామి దగ్ధం..... రూ . ఆస్తి నష్టం 1,50,000

**నంబుల పూలకుంట ఏప్రిల్ 07 సీమ వార్త**



పూరిల్లు వేరుశనగగడ్డివామి పూర్తిగా కాలి దశీగ్ధమైన సంఘటన మంగళవారం నంబు పూలకుంట మండలం రంగనపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు, వీఆర్వో తెలిపిన వివరాల మేరకు రంగనపల్లికి చెందిన శెట్టిపల్లి లక్ష్మీదేవి పూరిఇల్లు, వేరుశనగ గడ్డివామి గొడ్డువెలుగల ఆదెప్ప కాలీ దగ్ధమైన విషయం తెలిపారు. పూరిల్లు గ్యాస్ లీక్ తో కాలినట్లు చర్చ జరుగుతుంది. వేరుశనగ గడ్డివామి విద్యుత్ తీగలతో నిప్పులు ఏర్పడి కాలినట్లు తెలుస్తుంది. పూరి ఇల్లు, వేరుశనగ గడ్డివామి కాలిపోయిన బాధితురాలకు ప్రభుత్వం ఆదుకునేలా ఆస్తి నష్టం రూ ?1,50,000 వాటిలిందని నివేదికలు మండల తాహసిల్దార్ కు అందజేయనున్నట్లు స్థానికులు తెలిపారు.

# భూ భద్రత కే రీ సర్వే..!!





రామగిరి ఏప్రిల్ 7 సీమ వార్త.

గత కొన్నేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మీభూమి - మీహక్కు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు రైతులు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని పెద్ద కొండాపురం, చిన్న కొండాపురం, రెడ్డివారిపల్లి, మక్కినవారిపల్లి గ్రామాల పరిధిలోని 560 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గతంలో అనేక సమస్యలు ఉండేవని.. ఇప్పుడు వాటికి పరిష్కారం చూపించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామాల్లో అనేక భూ సమస్యలను ప్రత్యక్షంగా మనం చూశామన్నారు. అయితే వీటికి పరిష్కారం చూపించాలంటే సమగ్రమైన సర్వే చేసి పాసుపుస్తకం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ఇష్టమొచ్చినట్టు వ్యవహరించి..సమస్యను మరింత పెద్దది చేశారన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చాక..వీటిని పరిష్కరించి.. రాజ ముద్రతో కూడిన పాసుపుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. జగన్ తన పిచ్చి పనులతో అనేక సమస్యలు సృష్టించారన్నారు. పబ్లిసిటీ కోసం తన ఫోటోలను సర్వేరాళ్లు, రైతు పాసుపుస్తకాలపై వేసుకున్నారన్నారు. ఇప్పుడు అమరావతిపై కక్షకట్టి తన పేరు ఉండాలన్న ఉద్దేశ్యంతో మావిగన్ అంటూ తుగ్లక్ తరహాలో వ్యవహరిస్తున్నారని విమర్శలు చేశారు...



**మారెమ్మ అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్**

రామగిరి మండలం ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో మారెమ్మ అమ్మవారి ఊరి జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలు, శ్రీరామ్ కి ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులంతా ఐక్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత గ్రామస్థులందర్నీ పలుకరిస్తూ.. సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఆస్తి వల్ల ఎన్నో... రక్త సంబంధాలు దూరం అవుతున్నాయి





**....ఆస్తి అది మన జీవిత హక్కు.**

**......వైసిపి ప్రభుత్వ హయంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.**

**.....కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు**

**......ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు ఉచితంగా పంపిణీ**

**.....వీరఓబున పల్లి లో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన... పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఆర్డీఓ సువర్ణ**

ఓడి చెరువు ఏప్రిల్ 07 సీమ వార్త.



మన పెద్దలు సంపాదించిన ఆస్తుల విషయాల్లో ఒకే కుటుంబంలో జన్మించిన సొంత రక్త సంబంధీకులే విబేధాలు తలెత్తి ఇలాంటి సంబంధాలు లేకుండా దూరమవుతున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఓడి చెరువు మండలం వీరఓబున పల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి శ్రీఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి మన జీవిత హక్కు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎంతో మంది రైతులు భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో భూ రీసర్వే నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అన్ని హక్కులతో అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇక గ్రామాల్లో భూమి వివాదాలకు తావు లేకుండా చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా గ్రామాల్లో భూ రీసర్వేలు నిర్వహించి రైతులకు ఉచితంగా ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్ ,తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్దిదారులకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం భూ రీ సర్వే నిర్వహించి తగిన పరిష్కారాన్ని చూపుతోందన్నారు. ఇంకా మండలాల్లో చుక్కల భూములు ఆన్లైన్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వీటిని కూడా త్వరగా పూర్తిచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి పథకాలను చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో గ్రామాల్లో భూ సమస్యలు తావు లేకుండా భూ రీసర్వే నిర్వహించి అన్ని హక్కులతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తోందని తెలిపారు. ఇది ఎంతో మంచి అవకాశం ఉంది రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం ఓడి చెరువు మండలంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చర్చి వారి జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు రాష్ట్ర డైరెక్టర్ నారపరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం కంచి సురేష్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

గోదావరి పుష్కరాల పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ పరిశీలన





**జగిత్యాల :** జిల్లాలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పిపిటి సమావేశంలో టెక్నికల్ కమిటీ సమగ్ర పరిశీలన నిర్వహించింది. ఈ పరిశీలనకు ఇంజినీర్–ఇన్–చీఫ్ జనరల్ ఓ.వి. రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన మౌలిక వసతుల అభివృద్ధి, భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, ఘాట్‌ల అభివృద్ధి పనులు, రహదారి మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా, తాత్కాలిక సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలను వేగవంతం చేయాలని టెక్నికల్ కమిటీ సూచించింది. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఈ.ఈ.పి.ఆర్. లక్ష్మణ్ రావు, ఈ.ఈ. ఆర్ అండ్ బి శ్రీనివాస్, ధర్మపురి టెంపుల్ ఈవో శ్రీనివాస్, నీటి పారుదల శాఖ అధికారుల, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

## హైదరాబాద్, ఏప్రిల్ 7

తెలంగాణలో వాలంటీర్ల వ్యవస్థను తీసుకురానున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున మొత్తం 30 వేల మందిని నియమించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో భూసారాన్ని పరిరక్షించేందుకు ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు పనిచేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంపికైన తొలి దశ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు వెల్లడించారు. రైతులు రసాయనాలను తగ్గించి.. భూసారాన్ని కాపాడేందుకు ఈ వాలంటీర్లు పనిచేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో భూసారాన్ని కాపాడేందుకు భూసార ఆరోగ్య వాలంటీర్లు ( సాయిల్ హెల్త్ వాలంటీర్లు )ను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30 వేల మంది ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లను నియమిస్తామని.. ఇందులో భాగంగానే తొలి విడతలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎంపికైన వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. హైదరాబాద్లోని అంతర్జాతీయ మెట్ట ప్రాంతాల పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్), తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇస్తోంది ఇక్రిశాట్లో తొలి విడత సాయిల్ వాలంటీర్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. తెలంగాణలో రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి.. సేంద్రియ ఎరువులను వాడటాన్ని పెంచాలని సూచించారు. భూమి రసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే.. పండించిన పంటలో పౌష్టికాహారం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు జీలుగ, పిల్లిపెసర సహా ఇతర పచ్చిరొట్ట విత్తనాల ద్వారా భూ సారాన్ని పెంచాలని హితవు పలికారు.పంట కోసిన తర్వాత వాటి అవశేషాలను పొలాల్లోనే తగలబెట్టకుండా.. ఎరువులుగా ఉపయోగించాలని రైతులకు మంత్రి తుమ్మల తెలిపారు. భూసార ఆరోగ్య పరిరక్షణను ఒక ఉద్యమంలా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నామని వెల్లడించారు. ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు వాలంటీర్ల చొప్పున కేటాయించనున్నట్లు వివరించారు. ఈ సాయిల్ హెల్త్ వాలంటీర్లు.. తమ పరిధిలో ఉన్న రైతులకు భూసారం ఎలా కాపాడాలి.. పంటకు భూమిని ఎలా తయారు చేయాలి అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను తీసుకువచ్చే నైపుణ్యాలను నేర్పిస్తారు.ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే రైతు ఉత్సవాల్లో అన్నదాతలు భారీగా పాల్గొనేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతకుముందు ఇక్రిశాట్లోని వ్యవసాయ క్షేత్రాలను ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్ష్ పాఠక్.. వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సహా పలువురు అధికారులతో కలిసి.. మంత్రి సందర్శించారు.

## ఏప్రిల్ 12 తర్వాత ఇంటర్ రిజల్ట్స్




**హైదరాబాద్ :** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాల విడుదలపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ వారం ఫలితాలు వస్తాయని ఆశించిన విద్యార్థులు మరికొన్ని రోజులు నిరీక్షించక తప్పదు. తాజా సమాచారం ప్రకారం.. వచ్చే వారం తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్ 12 నుంచి 15వ తేదీ మధ్యలో ఫలితాలను వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఫలితాల విషయంలో ఇంటర్ బోర్డు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేదా మార్కుల లెక్కింపులో తప్పులు దొర్లకుండా డబుల్ చెక్ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి వాల్యుయేషన్ పూర్తయినప్పటికీ, అత్యున్నత ప్రమాణాల కోసం మరోసారి ఫలితాలను పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా కేవలం ఒకే ఒక్క పేపర్లో ఫెయిల్ అయిన విద్యార్థుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అటువంటి విద్యార్థుల సమాధాన పత్రాలను మరోసారి రీ–వాల్యుయేషన్ చేయిస్తున్నారు. దీనివల్ల పొరపాట్లు జరిగి విద్యార్థులు నష్టపోకుండా ఉండే అవకాశం ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బోర్డు తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. వచ్చే వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షెడ్యూల్, ఆయన లభ్యత ఆధారంగా ఫలితాల తేదీని అధికారికంగా ఖరారు చేయనున్నారు. సిఎం చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది. ఫలితాలు విడుదలైన వెంటనే విద్యార్థులు టీవీ9 తెలుగు వెబ్ సైట్తో పాటు అధికారిక వెబ్ సైట్లలో తమ మార్కులను చూసుకోవచ్చు. మొత్తానికి స్కాన్ కాపీల అప్ లోడింగ్, డేటా ప్రాసెసింగ్ అంతా వేగంగా జరుగుతుండటంతో, విద్యార్థులు తమ ఫలితాల కోసం సిద్ధంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.